జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 23 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 4

## కేటీఆర్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి వనమా



**పాల్వంచ, ఫిబ్రవరి22, ప్రజాజ్యోతి :** హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లను మర్యాద పూర్వకంగా శనివారం మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర్లు, వనమా రాఘవ, వనమా రామకృష్ణలు కలిశారు. అనంతరం కొత్తగూడెం నియోజకవర్గ రాజకీయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వనమా వెంట బిఆర్ఎస్వి కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షులు బత్తుల మధు చంద్ తదితరులు పాల్గొన్నారు.

## "క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్" ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి



### అక్రమ ఇసుక రవాణా, గంజాయి, మట్కా, జూదం పై ఉక్కుపాదం మోపాలి

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు చెపట్టాలి

### నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 22 ప్రజాజ్యోతి :** జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు శనివారం జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్నిజిల్లా ఎస్పీ రోహిత్ రాజు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులను ఆదేశించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని, పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స

మిగతా 2 లో...






### 9 బొగ్గు సంస్థల జట్ల నుండి పాల్గొన్న క్రీడాకారులు

### అథ్లెటిక్ పోటీలను ప్రారంభించిన సింగరేణి డైరక్టర్ (ఈ&ఎం) డి.సత్యనారాయణ రావు

# ఆడుదాం హాయిగా.. కోల్ ఇండియా స్థాయిలో అథ్లెటిక్ పోటీలు

**కొత్తగూడెం సింగరేణి , ఫిబ్రవరి 22, ప్రజాజ్యోతి :** కోల్ ఇండియా స్థాయిలో జరుగుతున్న అథ్లెటిక్ పోటీలకు సింగరేణి ఆతిథ్యం ఇచ్చింది. ఇందులో పాల్గొన్న క్రీడాకారులు ఆడుదాం హాయిగా అన్న వాతావరణంలో క్రీడలల్లో పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ బొగ్గు గనుల సంస్థలతో కోల్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలకు ఈ సారి సింగరేణి ఆతిథ్యాన్ని ఏర్పాటు చేసింది. క్రీడాకారులకు ఆహ్లాద కరమైన

మిగతా 2 లో...

# జిన్నింగ్ మిల్లుల హవా

### పత్తి రైతు ధరాఘాతం

### లబోదిబో అంటున్న పత్తి రైతులు

### జిన్నింగ్ మిల్లు యాజమాన్యం మాయాజాలం


### దాదాపుగా 5 కోట్ల రూపాయల కుంభకోణం



**అశ్వాపురం, ఫిబ్రవరి 22 ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం నెల్లిపాక బంజర గ్రామపంచాయతీ లోని జిన్నింగ్ మిల్లులలో రోజురోజుకు పెరుగుతున్న పత్తి రైతుల దోపిడి అండగానిలవాల్సిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా( సి సి ఐ ) నామమాత్రపు కొనుగోళ్లకే పరిమితం కావడం జిన్నింగ్ మిల్లుల యాజమాన్యానికి కలిసి వస్తుంది. పత్తి రైతులు పట్టించుకోవాల్సిన ప్రభుత్వ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుంది. జిన్నింగ్ మిల్లులో ఐదు కోట్ల కుంభకోణం జరిగింది. ఈ కుంబకోణం పై వ్యవసాయశాఖ మంత్రి వర్యులు, జిల్లా కలెక్టర్ విచారణ చేసి,

మిగతా 2 లో...

## అబ్దుల్ కలాం స్ఫూర్తితో ఫ్లో బస్సు యాత్ర



**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి )** భారతదేశ మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో కలాం స్ఫూర్తి యాత్ర తెలంగాణ వ్యాప్తంగా విద్యా ర్థులకు అత్యాధునిక సాంకేతికతను అందించేందుకు పయనిస్తోందని ఫ్లో బస్సు వ్యవస్థాపకుడు మధు విలాస్ బాబు అన్నారు. శనివారం భద్రాచలంలోని యు ఆర్ జె సి గురుకులం కళాశాలలో ఈ యాత్రలో భాగంగా విద్యార్థినిలకు హ్యాండ్స్-ఆన్ లెర్నింగ్ అనుభవాన్ని అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు లాట్, ఎఐ, 3డి ప్రింటింగ్, రోబోటిక్స్, ఎఆర్ /వి ఆర్ మెషిన్ లెర్నింగ్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రత్యక్షంగా అనుభవించే అవకాశాన్ని కల్పించారు. విద్యార్థులు ప్రాక్టికల్ లెర్నింగ్ ద్వారా సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేలా ప్రోత్సహించారు. ఈ సంద ర్భనలో ఫ్లో బృందం సభ్యులు విద్యార్థులతో ఆసక్తికరంగా చర్చించారు.భవిష్యత్తు శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు, టెక్నాలజీ ప్రేనేర్స్ యు ఆర్ జె సి భద్రాచలం కళాశాల నుండి నుండి పుట్టుకొచ్చేలా ప్రేరణనిచ్చేందుకు మేము కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి సేల్స్ ఫోర్స్,

మిగతా 2 లో...

# కోల్ ఇండియా స్థాయిలో అథ్లెటిక్ పోటీలు

(మొదటి పేజీ తరువాయి...)




వాతావరణంతో పాటు అన్ని రకాల వసతులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా కల్పించింది. ప్రస్తుతం సింగరేణి ప్రొడక్షన్ ఫిరియడ్ పేరిట బొగ్గు తవ్వకాలు నిర్విరామం లేకుండా పని చేస్తుంది. అయినా క్రీడలపై సంస్థకు ఉన్న ప్రత్యేకమైన మక్కువతో ఈ పోటీలను ఓ యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను కొత్తగూడెం ప్రకాశం స్టేడియం లో శనివారం, ఆదివారం లలో కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ ( మహిళా & పురుషుల) పోటీలు నిర్వహిస్తుంది. శనివారం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సింగరేణి డైరక్టర్ (ఈ&ఎం) డి.సత్య నారాయణ రావు హాజరయ్యారు. ముందుగా ఎస్&పిసి సిబ్బంది స్పోర్ట్స్ కలర్ పార్టీ ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా, ముఖ్య అతిథి సింగరేణి డైరక్టర్ (ఈ&ఎం) డి.సత్యనారాయణ రావు ఒలంపిక్ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం ఒలంపిక్ జ్యోతి ని వెలిగించి బెలూన్‌లను ఎగురవేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ ( మహిళా & పురుషుల) పోటీలను సింగరేణి కార్పొరేట్ ఏరియా నిర్వహించుకోవటం చాలా సంతోషం అని, క్రీడా ప్రతిభతో స్నేహ భావంతో క్రీడలలో రాణించాలని, క్రీడలు అనేవి శారీరక దృఢత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే కోల్ ఇండియా పరిధిలోని లోని 9 బొగ్గు సంస్థల జట్లు అయిన సింగరేణి, బిసిసిఎల్, సిసిఎల్, సిఎంపిడిఐ, ఈసి ఎల్, ఎన్‌సిఎల్, ఎ స్ఈ సిఎ ల్, ఎంసిఎల్,డబల్యూసిఎల్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. మొదటి రోజు ఆటల పోటీలలో ఆర్చరీ విభాగంలో మొదటి బహుమతి : ఎన్.అఖిల్, సింగరేణి, రెండవ బహుమతి : నిఖిల్, డబల్యూసిఎల్ , మూడవ బహుమతి : సెడ్ కుమార్, ఎస్ఈసిఎల్ లు బహుమతులు గెలుచుకున్నారు. సైక్లింగ్ విభాగంలో మొదటి బహుమతి: వి.తిరుపతి రెడ్డి-సింగరేణి , రెండవ బహుమతి : రుమంచి పటేల్, ఎంసిఎల్ , మూడవ బహుమతి : సచిన్, డబల్యూసిఎల్ సాధించారు. పలు క్రీడా పోటీలలో క్రీడాకారులు పాల్గొని అనేక బహుమతులు గెలుచుకున్నారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ & పిఎం కవిత నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో విశిష్ట అతిథులుగా గుర్తింపు సంఘం (ఏఐటీయూసి) అడిషనల్ జనరల్ సెక్రటరీ మిరియాల రంగయ్య , ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి ) జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, సింగరేణి సిఎంఓఏఐ వైస్ ప్రెసిడెంట్ పి.రాజీవ్ కుమార్, డిజిఎం(పర్సనల్) లు కె.అజయ్ కుమార్, జి.రాజేంద్ర ప్రసాద్, అజయ్ కుమార్, వై.వి.ఎల్.వరప్రసాద్, బి.శివ కేశవ రావు, డిజిఎం( సివిల్) పి.రాజశేఖర్ , అధికారులు, యూనియన్ నాయకులు, స్పోర్ట్స్ సూపర్ వైజర్ లు , వెల్ఫేర్ ఎస్&పిసి, ఈ&ఎం, సివిల్, మెడికల్, ఫారెస్ట్ శాఖల సిబ్బంధి, 9 బొగ్గు సంస్థల జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.









# "క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్" ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసినా, సేవించినా జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని వివరించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం స్ఫూర్తితో ఫ్లో బస్సు యాత్ర




(మొదటి పేజీ తరువాయి...)

సి ఎస్ ఆర్, వందేమాతరం ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ముఖ్య భాగస్వాములుగా మద్దతునందించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలను కలాం స్ఫూర్తి యాత్ర సందర్శించనుందని, తద్వారా వేలాది మంది విద్యార్థులను సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లో బృందం సభ్యులు అజయ్ రెడ్డి, దిలీప్ కుమార్, సాయి సుబ్రహ్మణ్యం, రోహిత్ జలగం,అర్చన నాగపురి, పైలెట్ రమేష్, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# జిన్నింగ్ మిల్లుల హవా

(మొదటి పేజీ తరువాయి...)



మిల్లు సీజ్ చేసి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని మాలమహానాడు నాయకులు మాలమహానాడు జిల్లా కార్యదర్శి కలవసం సౌన్, జిల్లా సహాయ కార్యదర్శి మేకల.భాస్కర్ డిమాండ్ చేశారు. రే క్కలు ముక్కలయ్యేలా కష్టపడి పంటలు పండించిన రైతుకు మాత్రం సరైన న్యాయం జరగడం లేదని, ప్రభుత్వాలు మారిన, పద్ధతులు మారిన రైతు బ్రతుకు మాత్రం మారడం లేదని అన్నారును. కష్టపడిన ఫలితం శూన్యం వారి చేసిన తప్పులు తెచ్చుకోవడం కోసం మండలం లో నిజాయితీ గల వ్యవసాయ శాఖ అధికారిని బలి చేశారు. ఎంతో చిత్తశుద్ధితో పని చేసే అధికారి, రైతులకు దగ్గరగా ఉంటూ సలహాలు, సూచనలు ఇస్తూ నిజాయితీ గా పని చేసే అధికారిని కొంతమంది పత్తి వ్యాపారులు కుట్ర చేసి ఏసీబీ వారితో చేతులు కలిపి ఆయన ను అరెస్ట్ చేపించడం జరిగిందన్నారు. ఈ విషయము ను మేము మాలమహానాడు తరుపున ఖండిస్తున్నామన్నారు. అదేవిధంగా రైతులను ఏకం చేసి కలెక్టర్ ని కలిసి ఈ సమస్య గురించి మాట్లాడుతాము అని తెలిపారు.

# ఘనంగా ఎఫ్‌ఎల్‌ఎన్ బాలమేళా

**– ఎంఈఓ శాంతారావు అధ్యక్షతన**

*ఆళ్ళపల్లి. ఫిబ్రవరి 22. ప్రజాజ్యోతి*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రాథమిక స్థాయిలో విద్యాబాలోపేతం కోసం జరుగుతున్నటువంటి బాలమేళా కార్యక్రమం ఆళ్లపల్లి కాంప్లెక్స్ స్థాయి సమావేశం స్థానిక ఎంపీపీ ఎస్ లక్ష్మీపురం పాఠశాల నందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి కాంప్లెక్స్ లోని అన్ని పాఠశాలలు పాల్గొనడం జరిగింది గతవారం బాలమేళా కార్యక్రమంలో భాగంగా ఎంఈఓ శాంతారావు. అసిస్టెంట్ సెక్రటరీ ఇస్లావత్ హాథిరాం. ఎఫ్ఎల్ఎన్ బాలమేళా ఆర్పీ శ్రీనివాసరావు మండల ఆర్పి మోహన్ బాబు వారం రోజులపాటు అన్ని పాఠశాలలను సందర్శించి ఆయా పాఠశాలల్లో యొక్క పరిస్థితులను విద్యార్థుల యొక్క ప్రమాణాలను విజిట్ చేసి పాఠశాలల్లో గ్రేడులుగా విభజించారు.అందులో భాగంగా ఎంపీపీఎస్ వలసళ్ళ గ్రామ పాఠశాల మొదటి స్థానంలో. రెండో స్థానం లక్మిపురం ఎంపీపీఎస్. పాతూరు ఏంపి యూపిఎస్ మూడో స్థానం లో ఉన్నాయి.కార్యక్రమంలో వి ద్యార్థులు ఉపాధ్యాయులు సమిష్టిగా తయారు చేసినటువంటి బోధనోపకరణలను ప్రదర్శించడం జరిగిం ది. ఇందులో ఆళ్ళపల్లి ఎంపీపీఎస్ పాఠశాల, రామంజి గూడెం, పాతూ రు, లక్ష్మీపురం. వలసళ్ళ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ కార్యక్రమానికి ఆళ్ళపల్లి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు.ముఖ్య అతిథులుగా. న్యాయ నిర్ణీతలుగా జోగా రాం బాబు. అగ్గి రామకృష్ణ పూణేం సమ్మక్క పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ శాంతారావు మాట్లాడుతూ ప్రాజెక్టు పనుల ద్వారా నే విద్యార్థుల్లో దాగి ఉన్నటువంటి నైపుణ్య శక్తిని విద్యార్థుల్లో దాగి ఉన్న జ్ఞానాన్ని పరీక్ష నిర్వహించడం అవసరం అన్నారు. అందరూ చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని అందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తల్లిదండ్రుల సహకారం అందించాలని అందరినీ కోరారు.ఎంఈఓ శాంతారావు అధ్యక్షతన జరిగినటువంటి ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదర్శనీయులైన ఆటోడ్రైవర్

**– అభినందించిన జిల్లా ఎస్పీ**

*ఆళ్ళపల్లి. ఫిబ్రవరి 22. ప్రజాజ్యోతి*



ఆదివాసీల ఆరాధ్య దేవత కొమరం వారి ఇలవేల్పు శ్రీ పెద్దూరు రెక్కల రామక్క జాతర సందర్భంగా కీసరి లాలు ఆటో డ్రైవర్ రెండు రోజుల నుంచి భక్తులకు జాతర ప్రాంగణం వరకు ఆటో ఉచిత ప్రయాణం. భక్తులను పగలు రాత్రి తేడా లేకుండా సురక్షితంగా ఇంటిదగ్గర దించిన తరుణంలో శుక్రవారం రెక్కల రామక్క ను దర్శించుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆటో డ్రైవర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రబాను , టేకులపల్లి సిఐ సురేష్, స్థానిక ఎస్సై రతీస్, కొమరం వంశీయులు మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతరావు, మంగపేట మాజీ ఎంపీపీ కొమరం రామ్మూర్తి, కొమరం సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి హనుమంత్, ప్రభుత్వ టీచర్ కొమరం రాంబాబు, కొమరం వెంకటేశ్వర్లు, జాతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తీరిన విద్యుత్ కష్టాలు

**సమస్యను చెప్పిన వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యే జారే**

**కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్**

*ములకలపల్లి, ఫిబ్రవరి 22, ప్రజాజ్యోతి:*





మండలంలోని జగన్నాధపురం గ్రామంలో ప్రతి సంవత్సరం వేసవికాలంలో విద్యుత్ వినియోగం పెరగడంతో లో వోల్టేజ్ సమస్యతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అనేక పర్యాయాలు గృహ ఉపకరణాలు పాడైపోయిన సందర్భాలు ఉన్నాయి.ఇట్టి విషయాన్ని గ్రామస్తులు అధికారులకు పలుమార్లు విన్నవించినా స్పందన లేకపోవడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏమ్ఎల్ఏ జారే దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన జారే ఆదినారాయణ సమస్యను పరిష్కరించాల్సిందిగా విద్యుత్ అధికారులను ఆదేశించడంతో వెంటనే అధికారులు సమస్యను పరిష్కరించారు. ఇదే విషయంపై కాంగ్రెస్ నాయకులు సురభి రాజేష్ మాట్లాడుతూ సబ్ స్టేషన్ మంజూరు అయ్యి 10 సంవత్సరాలు గడుస్తున్న గ్రామంలో త్రీఫేస్ కరెంటు లేక లో వోల్టేజ్ సమస్యతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సమస్యను తెలిపిన వెంటనే స్పందించి పరిష్కరించిన ఎమ్మెల్యే జారేకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# జగన్నాధపురం పాఠశాలలో కవలల దినోత్సవం

*పాల్వంచ(రూరల్) ఫిబ్రవరి22 (ప్రజా జ్యోతి ):*



ప్రపంచ కవలల దినోత్సవం సందర్భంగా పాల్వంచ మండలంలోని జగన్నాధపురం ప్రాథమిక పాఠశాలలో శనివారం కళల కవలల దినోత్సవం ఘనం గా జరుపుకున్నారు పాఠశాల హెడ్ మాస్టర్ చెల్లూరి రమాదేవి కూడా కవల గా జన్మించడంతో ఆ పాఠశాలలోని ముగ్గురు కవల పిల్లలతో కలిసి కవలల దినోత్సవం జరుపుకున్నారు,పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న జాటో త్ ప్రవళిక,ప్రణీత,3వ తరగతి చదువుతున్న కందుకూరి రుష్మంత్ , రేవంత్, మాలోత్ చరణ్,చరణ్ రాజ్ లతో కలిసి హెడ్మాస్టర్ రమాదేవి కేకులు కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు,చాక్లెట్లు పంచి పెట్టారు,కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భానోత్ శ్రీనివాస్,వెంకటేశ్వర్లు,సుజాత విద్యార్థుల తల్లిదండ్రులు శిరీష,నజీమా,మహాలక్ష్మి ,వెంకటమ్,మణికుమారి పాల్గొన్నారు

# అకాల వర్షం.. అపారనష్టం

**మొక్కజొన్న పంటను పరిశీలించిన మండల ఏవో**



*టేకులపల్లి, ఫిబ్రవరి 22,ప్రజాజ్యోతి :*



మండలంలో శుక్రవారం సాయంత్రం అకాల వర్షం వల్ల రైతులకు అపార నష్టం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ అన్నారు. గాలివాన ప్రభావం వల్ల బేతంపూడి,దాస్ తండా సింగ్యాతండా, మద్ధిరాళ్ల తండా, బద్దూ తండా, కుంటల, సుఖాలబోడు, గ్రామాలలో మొక్కజొన్న పంట గాలివాన వల్ల ప్రాథమిక అంచనా ప్రకారం 205 ఎకరాల పంట నేలకొరిగినది. వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకుఈ రిపోర్టర్ను ఏవో అన్నపూర్ణ పంపించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలి

*టేకులపల్లి,ఫిబ్రవరి 22, ప్రజాజ్యోతి :*



ఆకాల వర్షం వచ్చి రైతుల మొక్కజొన్న పంట గాలికి కింద పడిపోయి పంట పూర్తిగా దెబ్బతిన్నదని అదేవిధంగా ఎండబెట్టిన మిర్చి తడిసిపోయి రైతులు చాలా దుఃఖంలో ఉన్నారని తడిసిపోయిన మిర్చిని ప్రభుత్వ కొనుగోలు చేయాలని పడి పోయిన మొక్కజొన్న ఇతర పంటలను అంచనా ఏసి నష్టపరిహారం ఇవ్వాలని. వ్యవసాయ అధికారులు. నిర్లక్ష్యం చేయకుండా రైతులను ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ టేకులపల్లి మండల నాయకులు జర్పుల సుందర్ డిమాండ్ చేశారు.

# ఇంటర్ విద్యార్థిని మరణం బాధాకరం

**– మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్**

*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి ):*

ఖమ్మం శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న దేగల యోగానందిని ఆత్మహత్య బాధాకరం అని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ అన్నారు. భద్రాచలం పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ వద్ద మాల మహానాడు సమావేశంలో అయన మాట్లాడుతూ ఎటపాక గ్రామానికి చెందిన యోగానందిని శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతోందన్నారు. మంచి భవిష్యత్తు ఉన్న బాలిక ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు.ఖమ్మం శ్రీ చైతన్య కాలేజీలో గతంలో కూడా ఎన్నో ఘటనలు జరిగాయని గుర్తు చేశారు.ఖమ్మంలో శ్రీ చైతన్య కాలేజ్ గతంలో కూడా ఎన్నో సంఘటనలు జరిగినప్పటికీ కేవలం డబ్బుతోనే పరిష్కరించుకుంటారని, ఇలాంటి మరణాలు కేవలం దళిత పిల్లలకు జరుగుతుంది అని,దేగల యోగానందిని మరణానికి కారణమైన శ్రీ చైతన్య యజమానంపై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని,ఈ కాలేజీలు కేవలం అధికార అండదండలతోనే నడుస్తున్నాయని,ఎవరు చనిపోయిన డబ్బుతోనే ముడిపెట్టి ప్రయత్నాలు చేస్తున్నారని ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ఉన్న శ్రీ చైతన్య కాలేజీ లన్ని కూడా మూసివేయాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సినీ గిరి చిట్టిబాబు కందుల పాపయ్య దేవరాజు కుమార్ శ్రీను రమేష్ హరి రామ కృష్ణ రాము తదితరులు పాల్గొన్నరు.



# సీసీ రోడ్డు నిర్మాణపనులను ప్రారంభించిన కోరం సురేందర్



**టేకులపల్లి, ఫిబ్రవరి 22,ప్రజాజ్యోతి :**

టేకులపల్లి మండలం గంగారం పంచాయతీ మిట్టపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణపనులను జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఈది గణేష్, పోషాలు, భూక్యా సర్దార్, వీరస్వామి, మూతి కృష్ణ, సుమన్, రవి, బాలరాజ్, చిట్టి బాబు, నగేష్, లక్ష్మయ్య, నర్సింహారావు, సుధీప్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడిపై పలువురు దాడి





**టేకులపల్లి, ఫిబ్రవరి22, ప్రజాజ్యోతి :**

పాఠశాలకు వెళ్లే రోడ్డు ప్రక్కన మొగల్ బిర్యాని సెంటర్ నిర్వహిస్తున్నారు దానిని తీసివేయాలని సూచించిన యువకుడిపై పలువురు దాడి చేసిన సంఘటన టేకులపల్లిలో చోటు చేసుకుంది. శనివారం టేకులపల్లి మండల కేంద్రం బోడ బజార్ కు చెందిన బోడ సురేష్ పై పలువురు దాడి చేసినట్లు తెలిపారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో ఉన్న గ్రావిటీ ప్రైవేట్ స్కూల్కు వెళ్లే దారిలో ఓ ఇంటి వద్ద 6 నెలల క్రితం మొగల్ బిర్యాని సెంటర్ పెట్టారు. స్కూల్ కు వెళ్లే దారిలో వద్దని బోడ సురేష్ నిర్వాహకులకు సూచించారు. శనివారం ఇంటి ఓనర్ మాట్లాడదామని మధ్యాహ్నం 2గంటల సమయంలో పిలిచి మాట్లాడుతున్న సమయంలో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు దీనిలో బోడు సురేష్ తలకు గాయమవడంతో సులానగర్ హాస్పటల్ కు తరలించారు. అనంతరం ఒకరిపై మరొకరు పోలీసులకు ఫిర్యాదులు చేసుకున్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో పేరెంట్స్ కి క్రీడా పోటీలు









**కొత్తగూడెం, ఫిబ్రవరి 22, ప్రజాజ్యోతి :**

స్థానిక భజన మందిర్ రోడ్ లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల లో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు క్రీడా పోటీలను శనివారం స్థానిక ప్రగతి మైదానంలో నిర్వహించారు. విద్యార్థులతో పాటు వారి తల్లితండ్రులకు కూడా పోటీలు నిర్వహించండం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ వి. యస్. న్ మూర్తి తెలిపారు. ఈ క్రీడా పోటీలలో తల్లితండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఆనందించారు. కొంతమంది పేరెంట్స్ పాటలు పాడి అలరించారు. మొత్తం మీద పేరెంట్స్ తమ బాల్యాన్ని గుర్తుచేసుకొని ఆనందించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన తల్లితండ్రులకు, పిల్లలకి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏ.జీ.ఎం జయప్రకాష్, ప్రీప్రైమరీ కోఆర్డినేటర్ జయశ్రీ, ఇంచార్జి రేణుక ఉపాధ్యాయని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు

# నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తలకే మళ్లీ పట్టం

### కష్టానికి తగిన ఫలితం

### -మరోసారి నియోజకవర్గ బి-బ్లాక్ మహిళా అధ్యక్షురాలుగా బర్ల నాగమణి నియామకం

**బూర్గంపహాడ్,ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ అధిష్టానం మరోసారి పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలుగా బర్ల నాగమణిని నియమించినట్లుగా ఆ పార్టీ జాతీయ మహిళా అధ్యక్షురాలు అలకలంబ ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు ప్రకటించారు. ఈ మేరకు శనివారం హైదరాబాదులోని గాంధీభవన్ లో నియామక పత్రాన్ని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు చేతుల మీదుగా అందుకున్నారు. కష్టానికి తగిన ఫలితం పొందడం పట్ల ఆమె అభిమానులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ పట్ల విధేయతగా పనిచేశానని అధికారంలోకి వచ్చినప్పుడు అదే విధంగా పార్టీ అభివృద్ధికి కృషి చేశానని తన కష్టానికి ప్రతిఫలంగా మరో సారి నాకు పదవి అప్పగించినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అలకలంబ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ పట్ల ఎప్పుడు విధేయతగా ఉంటానని అన్నారు.తన వెన్నంటే ఉంటూ నియోజకవర్గంలో మహిళా సభ్యత్వాలు అధికంగా చేసేందుకు తోడ్పాటు అందించిన జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న అని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టి సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు చేరే విధంగా ఇంటింటికి సంక్షేమ పథకాల లబ్ధిదారులకు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు.



# తెలుగుదేశం పార్టీ అంటే కేసిఆర్ కు భయమేందుకు

**ఇల్లందు, ఫిబ్రవరి 22, ప్రజాజ్యోతి:**

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్డీఏ రూపంలో తెలంగాణ రాజకీయాల్లోకి వస్తున్నారని తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల వ్యాఖ్యలు చేయడం ఏమిటని, అసలు తెలుగుదేశం పార్టీ అంటే కేసీఆర్ కు ఎందుకంత భయమని టీడీపీ ఇల్లందు నియోజకవర్గ నేత ముద్రగడ వంశీ ప్రశ్నించారు. శనివారం స్థానిక విలేకరులతో ముద్రగడ వంశీ మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి చంద్రబాబు నాయుడును తెలంగాణలో కాలు పెట్టనివ్వలేదని అహంకారపూరితమైన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. ప్రాంతాల పేరిట వైషమ్యాలను రెచ్చగొట్టి రాజకీయాల్లో స్వార్థబుద్ధితో వ్యవహరించిన కేసీఆర్ చంద్రబాబును విమర్శించడం ఆయన అవివేకానికి నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓ విజన్ కలిగిన నాయకుడని స్పష్టం చేశారు. ఆనాడు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటుకు తెలుగుదేశం వైఖరీ తెలుపాలంటే, తెలంగాణకు అనుకూలంగా టిడిపి లేఖ ఇవ్వలేదా అని గుర్తు చేశారు. రాష్ట్రం విడిపోయిన అన్నదమ్ముల వలె రెండు రాష్ట్రాలు ఉండాలని చెప్పిన మహ నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏపి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ను ప్రగతి భవన్ కు ఆహ్వానించలేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ తాను టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా మార్చి ఇతర రాష్ట్రాల్లో తిరగోచ్చని, తెలంగాణ గడ్డపై పుట్టిన తెలుగుదేశం పార్టీని, చంద్రబాబు నాయుడును విమర్శించడం మానుకోవాలని హితవు పలికారు. 2009లో చంద్రబాబు నాయుడు దయతోనే కేసిఆర్, హరీష్ రావు, కేటీఆర్ గెలిచారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.



ఆనాడు తెలుగుదేశం పార్టీ పొత్తు లేకుండా వాళ్ళు గెలిచేవారా అని ప్రశ్నించారు. ఆనాడు చంద్రబాబు నాయుడు తెలంగాణ ప్రాంతంలో చేసిన అభివృద్ధి ఆయన దూర దృష్టిని ప్రజలకు వివరిస్తూ మీరు ఓట్లు అడగలేదని గుర్తు చేశారు. మరల సెంటిమెంట్ రగిలించి లబ్ధి పొందాలని చూస్తున్నారని, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బడుగు బలహీన వర్గాలకు ఎంత మేలు జరిగిందో ఏ గ్రామానికి వెళ్ళిన ప్రజలు చెబుతారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ కుట్రపూరిత విద్వేషాలతో మాట్లాడడం మానేయాలని అలా మాట్లాడితే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

# ప్రపంచ ఆలోచన దినోత్సవం

**ఇల్లందు, ఫిబ్రవరి 22, ప్రజాజ్యోతి:**




సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో స్కౌట్స్ ఉద్యమ నిర్మాత బేడేన్ పావెల్ జన్మదిన వేడుకలు (వరల్డ్ తింకింగ్ డే) ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఎస్ఓటూ జియం రామస్వామి స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకాన్ని ఆవిష్కరించి బేడేన్ పావెల్ దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి సర్వమత ప్రార్ధనలు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని కాపాడేందుకు సరిహద్దుల్లో సైనికులు ఏవిధంగా రేయింబవళ్ళు శ్రమిస్తారో, స్కౌట్స్ అండ్ గైడ్స్ సమాజంలోని రుగ్మతలను నిర్ములించేందుకు కృషి చేయాలన్నారు. క్రమశిక్షణ, దేశభక్తి, జాతీయభావాలు, పెంపొందించుకొని బాలభటులుల సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. బాలభటులు రూపొందించిన గైడ్స్ ప్రదర్శించిన సాహస ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని తెలిపారు. అనంతరం వివిధ క్యాంపులలో పాల్గొన స్కౌట్స్ అండ్ గైడ్స్ వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్, పాఠశాల కరెస్పాండంట్ సుధాకర్, ప్రధానోపాధ్యాయుడు బి. శ్రీనివాస్, స్కౌట్ మాస్టర్స్ సంగాల సుధాకర్, జి.మహేష్ కుమార్, గైడ్ క్యాప్టెన్ టి. స్రవంతి, ఉపాధ్యాయులు బొద్దుల శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కె. సాయిస్వరూప్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.